# ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
శనివారం 18 జనవరి 2025 , పేజీలు 05




## అదమరిచి నడి(పి)స్తే ...అంతే సంగతులు

**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని భగత్ సింగ్ చౌక్ వద్ద కల్వర్టుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది.అనునిత్యం ఈ రహదారి గుండా వందల సంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు.అదమర్చి ప్రయాణం చేస్తే గుంతలో పడే ప్రమాదం లేకపోలేదు.స్థానికులు,వాహనదారులు మాట్లాడుతూ రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చాలని అధికారులను కోరుతున్నారు.

### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు
# అర్హులకు అందాలి



- అర్హులైన వారందరికీ పథకాలు అందజేసే బాధ్యత అధికారులదే
- రైతుభరోసా పథకానికి సంబంధించి సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించాలి
- గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహించాలి
- ఉమ్మడి జిల్లాలో నిరుపేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం, తదితర వసతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి డి. అనసూయ (సీతక్క)

2 లో

### సమన్వయంతో పనిచేస్తే
## నేరాలను నియంత్రించవచ్చు



- బ్యాంకులు,ఏటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి - ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు,సిసి కెమెరాలు,అలారం సిస్టం ఏర్పాటు చేయాలి - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

3 లో

## సంక్షేమ పథకాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి
### - ఎంపీడీఓ రాజేశ్వర్

**మందమర్రి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించి పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ అన్నారు.శుక్రవారం ఆయన మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో చేపడుతున్న రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా సర్వేలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు యోగ్యంలేని భూముల వివరాలు నమోదు చేయకూడదని, వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడదని రాళ్లు గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సర్వేను సక్రమంగా పూర్తి చేసి జాబితాను రూపొందించి గ్రామ సభల్లో ప్రవేశపెట్టాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాం చెందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామెర బాలయ్య, ఓదెల సంపత్ రావు,దుర్గం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బెజ్జూర్‌లో విద్యుత్ అదాలత్



**బెజ్జూర్,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రం వద్ద నేడు విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏఈ అంజన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదాలత్ నిర్వహిస్తున్నామని అన్నారు.కావున బెజ్జూర్ మండలంలోని విద్యుత్ వినియోగదారులతో పాటు పెంచికల్పేట్,గూడెం గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ కు సంబంధించిన సమస్యలకు దరఖాస్తు కున్నట్లయితే సత్వర పరిష్కారం పొందవచ్చని అన్నారు.ఇట్టి అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని దంపతుల ఆత్మహత్య

**దిలావర్పూర్ ,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కాల్వ లక్ష్మీ నరసింహస్వామి అటవీ ప్రాంతం సమీపంలో ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని దంపతులు ఆత్మహత్యకు పాల్పడినట్లు దిలావర్ పూర్ ఎస్సై సందీప్ తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడిన దంపతులది సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామానికి చెందిన భార్యభర్తలు కోరిపెల్లి భాస్కర్ రెడ్డి (60), అనసూయ(52) గుర్తించినట్లు ఆయన తెలిపారు .బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్షా సమావేశం లో పాల్గొన్న బిజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**


నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక - సమీక్షా సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పంచాయతీరాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తో పాటు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 17 న పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**కడెం,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన కొరకు పురోహితుడు బ్రహ్మశ్రీ రాజశేఖర్ శర్మచే ప్రతిష్టాపన తేదీలను ఖరారు చేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి యొక్క ముహూర్తా ప్రతిష్టాపన్ని వచ్చేనెల 15,16, 17 తేదీలలో ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుపబడును అని లింగాపూర్ విశ్వబ్రాహ్మణుల సంఘం సభ్యులు తెలిపారు. మూడు రోజులు అత్యంత అద్భుతంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఫిబ్రవరి 17 న స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వుంటుందని అన్నారు. వచ్చే నెల 6 నుండి 12 వ తారీఖు వరకు స్వామి దీక్ష తీసుకోవడం జరుగుతుంది అని విశ్వ బ్రాహ్మణ సంఘం వారు తెలిపారు. ఇందులో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

**-రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి డి. అనసూమ (సీతక్క)**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి / నిర్మల్/ ఆసిఫాబాదు,మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా స్థాయి ప్రణాళిక కార్యాచరణ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అభిలాష అభినవ్, రాజార్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విట్టల్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, రామారావ్ పటేల్, పాయల శంకర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రికి జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను పగడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జనవరి 26 నుంచి ప్రారంభించనున్న పథకాలను రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, సంబందిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లబ్దిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందజేసే భాధ్యత అధికారులదేనన్నారు. రైతుభరోసా పథకానికి సంబందించి సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహించి గుర్తించిన అర్హుల వివరాలను వెల్లడించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో నిరుపేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం, తదితర వసతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలే నిర్మల్ ఉత్సవాలను విజయంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు,అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన పథకాల అమలుకోసం అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామని, జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 17491 దరఖాస్తులు వచ్చాయని, సర్వే ద్వారా ఇప్పటివరకు 2924 మంది అర్హులను గుర్తించనట్లు తెలిపారు. దీనికి సంబందించి సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లబ్దిదారుల వివరాలు గ్రామ, వార్డు సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో సమగ్ర జాబితాను సిద్ధం చేస్తామని తెలిపారు.

ఆ తర్వాత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల మంజూరూ, రైతు భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు.



ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో ఏజెన్సీ ప్రాంతాల నిరుపేదలకు న్యాయం జరగాలని కోరారు. క్షేత్రస్థాయి సర్వేలో నిరుపేదలను గుర్తించి వారికి పథకాలను అమలు చేయాలన్నారు. అంతకుముందు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను మంత్రి సీతక్క, కలెక్టర్లు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ



జిల్లాలోని 509 రెవిన్యూ గ్రామాల డేటా సంబంధిత వ్యవసాయ అధికారులకు అందుబాటులో ఉంచడం జరిగినది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి విస్తరణ అధికారి రెవిన్యూ అధికారితో తన పరిధిలోని గ్రామాలని సందర్శించి, ఈ జాబితాలో వ్యవసాయ యోగ్యంకానీ భూముల జాబితాను తయారుచేస్తారు. జిల్లాలోని 18 మండలాలలో 102 విస్తరణ అధికారులు జనవరి 16వ తేదీ నుండి సర్వే ప్రారంభించడం జరిగినది. దరఖాస్తుదారునికి ఇంటి స్థలం ఉన్నదా లేదా ఉంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నవా అందులో సదా సెల్ డిడి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ప్రాపర్టీ టాక్స్ గాని చాలా రకాల డాక్యుమెంట్లు అడగడం జరిగింది ఏజెన్సీ ఏరియాలో కూడా ఇంటి స్థలం ఉంటే డాక్యుమెంటు డాక్యుమెంటు పరిశీలించి వారికి కూడా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందవచ్చు సర్వే జరిగేటప్పుడు అన్ని చెక్ చేయడం జరుగుతుంది సర్వే చేసేటప్పుడు కూడా ఏమైనా తప్పు పోయినవి తెలిస్తే వాటిని సరిగా విచారణ చేయడం జరుగుతుంది ట్రైబల్ గాని నాన్ ట్రైబల్ గాని ఏమైనా కంప్లైంట్ వస్తే దానిపై ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. రేషన్ కార్డు దరఖాస్తుదారులకు సంబంధించిన సర్వే జరిగేటప్పుడు దరఖాస్తుదారనికి రేషన్ కార్డు ఉందా లేదా ఉంటే అందులో పెండ్లి అయినా కుమారుడు ఉంటే మళ్ళీ అతను వేరే రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసినప్పుడు కొన్ని తప్పినవి అని తెలిసింది, అలాంటి వాటిపై వెరిఫికేషన్ చేయాలనీ అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. లబ్ది దారులను గుర్తించే ప్రక్రియ ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం. ముసాయిదా జాబితాను గ్రామ సభలో ప్రదర్శించడం , చదివి వినిపించి తుది జాబితాను ఆమోదించడం. ఒక వేళ గ్రామ సభలో అభ్యంతరాలు వచ్చినచో ఎంపిడిఓ. అట్టి వాటిని స్వీకరించి, పరిశీలించి 10 రోజులలో తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ఆసిఫాబాదు కుమ్రంభీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వారందరికీ రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పై ఈ నెల



16వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో సర్వే బృందాలు, మండల అధికారులు, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో రైతు భరోసా కు భారతి పోర్టల్ ప్రకారం 1 లక్ష 31 వేల 857 మంది రైతులకు 4 లక్షల 43 వేల 602 ఎకరాల భూములు ఉన్నాయని, సాగుకు యోగ్యం కానీ భూములు, ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ క్రింద సేకరించిన భూములు, నాలాలు, వెంచర్లు, లే అవుట్లు వంటి భూములను గుర్తించి జాబితా నుండి తొలగించేందుకు సర్వే సిబ్బంది పరిశీలిస్తున్నారని తెలిపారు. నూతన రేషన్ కార్డులకు జిల్లాలో 14 వేల 407 దరఖాస్తులు వచ్చాయని, సర్వే బృందం సభ్యులు దరఖాస్తుదారులకు సంబంధించిన ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పైన పని చేసిన కుటుంబాలను 56 వేల 499 గుర్తించి క్షేత్రస్థాయిలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన 1 లక్ష 47 వేల 459 ఇండ్లను సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను రూపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు, క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించి వివరాలు సేకరించడం జరుగుతుందని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలోని రెవెన్యూ



గ్రామాల డాటా సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని,55 మంది విస్తరణాధికారులతో ఈ నెల 16వ తేదీ నుండి సర్వే నిర్వహించడం జరుగుతుందని, 1 లక్షా 64 వేల 141 మంది రైతులకు సంబంధించి 3 లక్షల 50 వేల 213 ఎకరాల భూమికి కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని 16 మండలాలో 11 వేల 767 ఇండ్లు ఉండగా 7 వేల 927 ఇండ్లు సర్వే చేయడం జరిగిందని, 7 మున్సిపాలిటీలలో 18 వేల 788 ఇండ్లు ఉండగా 14 వేల 25 ఇండ్ల నుండి వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో 2 లక్షల 5 వేల 939 దరఖాస్తులు రాగా 1 లక్షా 97 వేల 954 దరఖాస్తులను పరిశీలించి 96 శాతంతో 1 లక్షా 95 వేల 890 దరఖాస్తులను సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి లబ్దిదారుల ముసాయిదా జాబితా తయారు చేయడం జరుగుతుందని, ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు, ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు డాటా ఎంట్రీ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 26వ తేదీన పథకాల అమలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కుష్బూ గుప్తా ( ఐటిడిఒ పిఒ),శ్యామలా దేవి, దీపక్ తివారి, శాసనసభ్యులు రామారావ్ పటేల్, పాయల శంకర్, అనిల్ జాదవ్ లు, మున్సిపల్ చైర్మెన్లు గంఢ్రత్ ఈశ్వర్, మేడిపల్లి సత్యం, గ్రంథాలయ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలి, మార్కెట్ కమిటీ చైర్మెన్లు ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చు

## - రామగుండం కమీషనర్ శ్రీనివాస్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
బ్యాంకు అధికారులు సిబ్బంది,పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం పోలీసు కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి,మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపిలు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల,ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంకు,ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తులో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్‌లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకులు, 89 ఏటీఎం సెంటర్స్‌లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని,ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు.నిరంతరం సెక్యూరిటీ గార్డ్, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని, ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో,బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి, సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక డిఎఫ్ఎండి.(డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ను ఏర్పాటు హెచ్‌హెచ్ఎండి. (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలి.సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి.కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీలపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు. అదేవిధంగా డివిఆర్‌లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు.డివిఆర్‌లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో దాచాలి.అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్టమర్‌లు , అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి,



ఆయుదాలు ఉపయోగం పై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల,బయట పరిసరాలను,వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు. ఏటీఏమ్లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్‌లు తెలిసి ఉండాలి.హెల్ప్‌లైన్ , పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఉంచాలి, తద్వారా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అవి సులభంగా కనిపిస్తాయి. ఇప్పటివరకు,దొంగలు ఎక్కువగా బ్యాంకులను రోజుకి తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో,వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు.ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్‌కి సమాచారం ఉంచాలి.పని వేళల్లో,తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి. బ్యాంకు సమయం తరువాత బ్యాంకును పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని,వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి.రాత్రి సమయంలో కూడా సెక్యూరిటీ గార్డ్స్‌లను ఆకస్మికంగా వారి పనితీరును తనిఖీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు,ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ కవి మడిపల్లి భద్రయ్య జయంతి


**నిర్మల్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**
సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్వర్యంలో నిర్మల్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి,రచయిత,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మడిపల్లి భద్రయ్య జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలం స్నేహం జిల్లా అధ్యక్షులు దేవి ప్రియ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కడారి దశరథ్,కొండూరు పోతన్న, ఉపాధ్యక్షులు శ్యామల రాణి,రాజమల్లు, ముత్యాల అశోక్ కుమార్,రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



### బూత్ కమిటీల పటిష్టతకు

## భాజపా సమావేశం

**మందమర్రి,జనవరి17,సూర్య మేజర్ న్యూస్**
భారతీయ జనతా పార్టీ మందమర్రి పట్టణ ఎన్నికల ఇన్చార్జి తమ్మినేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూత్ కమిటిలే పార్టీకి పునాదులని, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు పట్టణ బూత్ కమిటీల ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక శివాని పాఠశాలలో పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్నికల ఇన్చార్జి తమ్మినేడి శ్రీనివాస్ పాల్గొని పట్టణంలోని బూతులను పరిశీలించారు. అనంతరం ఎన్నిక నియామకం కొరకు బూతుల జాబితాను జిల్లా కార్యాలయానికి తీసుకెళ్ళారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ కోలేటి శివ, మహిళా అధ్యక్షురాలు మల్యాల పార్వతి, కార్యదర్శి చిట్ల స్వప్న, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, మల్యాల రాయమల్లు, రామటెంకీ దుర్గారాజ్, కట్ల తిరుపతి, బొడ్ల భూపతి, నాయకులు రామ్ కిష్టయ్య, రంగు శ్రీనివాస్, మేరుగు తిరుపతి, ములుమూరి రమేష్, సీహెచ్ వెంకటాచారి, చెలిమెల చంద్రమౌళి, బూత్



అధ్యక్షురాలు బైరి రజిత, దోనుగు ప్రియాంక, మల్యాల లావణ్య, పైడిమల్ల అరుణ్, వంగల గణపతి, మొగిలి అంజయ్య, బొద్దున ఓం ప్రకాష్, సోండ్ల అశోక్, దాసరి నర్సింగ్, గంట రజిత, సంకచర్ల ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

### కౌలు రైతులకు ప్రభుత్వం ఏ విధంగా

## రైతు భరోసాను అమలు చేస్తుంది


### - ఏజెన్సీ గ్రామంలో నివశిస్తున్న గిరిజనేతరులకు ఏవిదంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తారు?- ప్రభుత్వాన్ని ప్రశ్నించినఎమ్మెల్యే అనిల్ జాదవ్




**బోథ్, జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్‌లో పంచాయితీ రాజ్ మంత్రి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి సీతక్క అధ్యక్షతన జరిగిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్షా సమావేశం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో చాలా వరకు ఆదివాసీ గిరిజనులు ఏజెన్సీ గ్రామలు ఉన్నయని ఇక్కడ చాలా వరకు వర్షాధారం మీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తారు అది జనవరి నుంచి ఫిబ్రవరి నెలకే పంటలు పండుతాయి మరి అలాంటి రైతులకు రైతు భరోసా ఏవింద అమలు చేస్తారో చెప్పాలని ప్రభుత్వంను కోరారు.అదేవిధంగా గిరిజనేతరులు కూడా చాలా వరకు పోడు వ్యవసాయం చేస్తున్నారు కానీ వాళ్లకు ఎట్లాంటి హక్కు పత్రాలు లేకుండానే వ్యవసాయం చేస్తున్నారు కానీ వారికి రైతు భరోసా లాంటి పథకాలు అందడం లేదు, మరి అలాంటి రైతులకు ఆత్మీయ భరోసా ఇస్తారా, మరి రీ సర్వే చేసి వ్యవసాయ సాగులో ఉన్న భూములకు కూడా రైతు బంధు ఇస్తే బాగుంటదని ప్రభుత్వనికి తెలియజేశారు.అంతేకాకుండా ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు) ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో చాలా మంది హార్హులు ఉన్న కూడా కొందరి జాబితా ప్రకటించడంతో ప్రజలలో గందరాగోల పరిస్థితి ఏర్పడ్డది అందుకు మంతి సీతక్క ప్రజాలకు స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతారులకు ఏవిదంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తారో ప్రజలకు చెప్పాలని, అదే విధంగా ఇంటి స్థలంలేని ప్రజలకు ఏవింద ఇండ్లు మంజూరు చేస్తారని, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతరులకు ఎంత శాతం ఇండ్లు మంజూరు చేస్తారని అనేక మైన ప్రశ్నలను లేవనేత్తారు. అదే విధంగా బోథ్ నియోజకవర్గంలో చాలా వరకు నిరుపేదలు ఉన్నారని కావున బోథ్ నియోజకవర్గనికి ప్రత్యేక కోటఇచ్చి నియోజకవర్గ ప్రజల నైతిక అభివృదికి సహకరించాలని అన్నారు.

### పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ -ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా టౌన్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణ,భైంసా మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు 169 కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్,ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసిలు,మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



### చెరువులో స్నానానికి వెళ్లి పశువుల కాపరి మృతి

**బోథ్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండలం కాంటేగాం గ్రామ శివారులోని చెరువులో స్నానం కోసం దిగి ఈత రాక బర్దావల్ రామేశ్వర్(19) అనే పశువుల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్రలోని చంద్రపూర్ సమీపంలోని డోంగర్గావ్ గ్రామానికి చెందిన బర్దావల్ బారుకు భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబీకులతో కలిసి ఆయన పశువుల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. భారు చిన్న కుమారుడు బర్దావల్ రామేశ్వర్ శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో సాబ్లే అమర్ సింగ్, పండరి అంకుశ్ లతో కలిసి కంటేగాం చెరువుకి స్నానం చేయడానికి వెళ్లారు. కాగా రామేశ్వర్ చెరువులోని లోతైన ప్రాంతంలోకి వెళ్లడంతో ఈతరాక నీటిలో మునిగిపోయాడు. అమర్ సింగ్, అంకుశ్ లకు సైతం ఈత రాకపోవడంతో వారు అతన్ని కాపాడలేకపోయారు. బోథ్ నుంచి గజ ఈత గాళ్ళను తీసుకువచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రెండు ఏడుపుల్లోనే మన జీవితం ఉంటుంది

### - రక్త దాతలు పెద్దెవర్ కృష్ణ గుంటుకు నవీన్

**సారంగాపూర్,జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అమ్మాయి అనారోగ్య




కారణాలవల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెను పరిశీలించిన డాక్టర్లు అత్యవసరంగా రక్తం కావాలని తెలిపారు. ఏమి దిక్కుతోచని స్థితిలో వారి యొక్క కుమారుడు కుమ్మరి భోజన్న తన స్నేహితులకు తెలుపగా వెంటనే వచ్చి రక్తదానం చేశారు. అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ప్రతి ఒక్క పౌరుడు గమనించి రక్తదానానికి ముందుకు రావాలని అలాగే మొదటిది తల్లి ప్రేగు నుండి నేలతల్లిని తాకినప్పుడు,రెండవది మళ్లీ నలుగురిని ఏడిపిస్తూ నేలతల్లి కడుపులోకి ముద్దాడినప్పుడు,మిగతా ఏడుపులన్నీ మనం ఏర్పరుచుకున్నవే అందుకే సేవ,సహాయాలతో నవ్వుతూ,నవ్విస్తూ ఉండండి అంటూ ఆపదలో ఉన్న వారికి ఉన్నంతలో సహాయం చేస్తున్నారు. సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన పెద్దేవర్ కృష్ణ గుంటుకు నవీన్ వీరికి బాధిత కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసీలు 20 న ఉట్నూర్ మహాధర్నాకు రావాలి

**తలమడుగు జనవరి 17 సూర్య మేజర్ న్యూస్:**

జనవరి 20న ఆదివాసీ సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఉట్నూర్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకులు అన్నారు. శుక్రవారం తలమడుగు మండలం పున్నగూడ గ్రామంలో రాయిసెంటర్ నాయకులు సిడాం



మాధవ్‌రావు, కుమ్రా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిడం రాము,కుంరం ఆనంద్రావ్,కుంరం సీతారాం,రమేష్,కోవా యువరాజ్,కుంరా దేవరావ్ సిడం మాధవ్ ఆయా ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ


### - రెహమాన్ ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**జైనూర్ జనవరి 17 మేజర్ సూర్య న్యూస్**

లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన పేద రైతు జాధవ్ శంకర్ గారు గత కొద్దిరోజుల క్రితం హటత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫౌండేషన్ స్థానిక సామాజిక సేవకులైన జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఖాసిం, షేక్ షేరు, షేక్ ఆజ్జు. కోరిక మేరకు రెహమాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 10వేల నగదు రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మనోధైర్యానిచ్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్ నాయక్, జడ్పీటీసీ ఆడే లక్యా నాయక్, జాధవ్ గణపత్ నాయక్, షేక్ మహబూబ్, రాథోడ్ వినోద్ టీచర్ తదితరులు ఉన్నారు.



# గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేకం జిల్లా ఏ ఎస్ పి చిత్తరంజన్



**తిర్యాణి జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమని జిల్లా ఏఎస్పీ చిత్రం అన్నారు తిర్యాని మండల పర్యటనలో భాగంగా చౌరస్తా బ్యాండ్ వారు రీకంపోస్ చేసి రూపొందించిన మాభూమి చిత్రంలోని పల్లెటూరి పిల్లగాడ ఆడియో సిడిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఒక అధికారిలా కాకుండా మీ కుటుంబ సభ్యుల ఇక్కడికి వచ్చాను మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నన్ను నేరుగా కలవచ్చని తెలిపారు. ఆదివాసులు వారి యొక్క సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని రాబోయే తరాలకు అందించాలనీ, ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. విద్య వైద్య పరంగా అభివృద్ధి చెందాలని కోరారు, ప్రజలకు విద్య వైద్య అవసరాల నిమిత్తం ఎప్పుడైనా పోలీస్ శాఖని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు,ప్రకృతి అటవీసౌందర్యాలని ప్రజలందరికీ తెలియజేయాలని మీడియా మిత్రులను ,యూట్యూబ్ ఛానల్ లను కోరారు.ప్రజలు చెడు వ్యసనాలకు అలవాటు కావద్దని గంజాయి వంటి మత్తు పదార్థాలను నిషేధించాలని,తాగి వాహనాలు తోల రాదని చట్టరీత్యా అది నేరమని తెలిపారు.అనంతరం యువకులకు క్రీడా సామాగ్రి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ సంగీత దర్శకులు యశ్వంత్ నాగ్ బృందం తిర్యాణి మండలానికి చెందిన తోటికళాకారులు ఆయా గ్రామాల పటేళ్లు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్ నాయకులు

**తిర్యానీ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 7 హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని మండలంలోని మాదిగలందరూ హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర సతీష్, జిల్లా అధ్యక్షులు రేగుంట కేశవ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో మాదిగలంతా డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో గల కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. హైదరాబాద్ లో




ఫిబ్రవరి 7 తారీకు నిర్వహించే వేల గొంతులు, లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆగస్టు ఏడో తారీఖు సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం ఫలించినప్పటికీ కొంతమంది నాయకులు వర్గీకరణ మీద విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ నుండి హైదరాబాద్లో నిర్వహించే కార్యక్రమానికి ఇంటికో డప్పు చొప్పున తీసుకొని బయలుదేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల అశోక్ ఉపాధ్యక్షులు శేర్ల ఎల్లయ్య జిల్లా నాయకులు మెరుగు వెంకటేశం, నాయకులు చిలక రాయలింగు, గద్దెల బాబు, షేర్ల లింగేష్, అంజయ్య, ఆశాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏమార్వో ద్వారా సర్టిఫికెట్ ఇవ్వాలి

**నార్నూర్ జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

ఎస్సీ మాంగ్ కుల సర్టిఫికెట్ ఆర్డివో ద్వారా కాకుండా ఏమార్వో కార్యాలయం ద్వారా అందించాలని మాంగ్ సమాజ్ ఆధ్వర్యంలో ఏమార్వో రాజలింగు కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కుల సర్టిఫికెట్ ఆర్డివో ద్వారా తీసుకోవడంలో చాలా సమయం పడుతుందని, పై చదువుల కొరకు లేదా ఏదైన ఉద్యోగం దరఖాస్తు చేసుకువడం కోసం ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని అన్నారు. సంతోష్, దినేష్, సాయి, వసంత్, సిద్ధు, ప్రశాంత్ పాల్గొన్నారు.



## గంజాయి సాగు చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తికి పది సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , ఒక లక్ష రూపాయల జరిమానా

**జైనూర్ జనవరి 17 మేజర్ సూర్య న్యూస్**

గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ అసిఫాబాద్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ తిరుపతి సిబ్బందితో తేది:02.10.2021 న జేనూర్ మండలం లోని కిషన్ నాయక్ తండా, చింతకర్ర గ్రామానికి చెందిన రాథోడ్ పూల్ సింగ్ తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నాడు అన్న సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. అతన్ని విచారించగా గంజాయిని సాగు చేస్తు, విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకోవడం జరిగింది. జైనూర్ సీఐ హనూక్ వారిపై ఎన్డీపీస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు సాక్షులను కోర్టులో హాజరుపరచగా జడ్జి ఎంవి రమేష్ విచారణ జరిపి నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్సై సాగర్, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ మరియు కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు.

## కలమడుగు అత్త మడుగులో మిశ్రమం వంశీయుల పుణ్యస్నానాలు

**జన్నారం, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు గోదావరి నదిలో గల అత్తమడుగు వాగులో మెస్రం వంశీయులు శుక్రవారం పుణ్యస్నానాలు చేసి ప్రత్యేకమైన పూజలు చేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వచ్చే మెస్రం వంశీయులు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నుంచి కాలినడకన జన్నారం మండలం కలమడుగు గోదావరి నదిలోకి చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం తెలతెలవారకముందే కాలినడకన గోదావరి కి చేరుకొని 192 మంది మెస్రం వంశీయులు స్నానాలు చేసిన అనంతరం సహపంక్తి భోజనం చేసి, జరిలో గోదావరి నీటిని నింపుకొని మధ్యాహ్నం తిరుగు ప్రయాణం అయ్యారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకటరావు పటేల్ ఆధ్వర్యంలో మెస్రం వంశీయులు గోదావరికి చేరుకొని ఒకచోటికి చేరుకున్నారు. ఈనెల 28న మహా పూజ నాగోబా జాతర ప్రారంభం కానుందని వెంకటరావు పటేల్ తెలిపారు.



# ప్రభుత్వ అండ ఉందని యాజమాన్యాన్ని బెదిరిస్తున్న ఐఎన్టియుసి నాయకులు

### - ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వం అండ ఉందని సింగరేణి యాజమాన్యాన్ని ఐఎన్టీయుసీ నాయకులు బెదిరిస్తూ నెలల తరబడి సర్ఫేసులో విధులు నిర్వర్తిస్తున్నారని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం ఏఐటీయూసీ ప్రతినిధి బృందం ఏరియాలోని కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక సమస్యలపై చర్చించారు. అనంతరం సత్యనారాయణ, బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ ఏరియాలో విధుల పరంగా ఏఐటియుసి ఒక్క కార్యకర్త కూడ సర్ఫేస్‌లో లేరని, అనారోగ్యంతో బాధపడుతున్న వారు మాత్రమే సర్ఫేస్‌లో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. సర్ఫేస్ డ్యూటీల విషయంలో ఏఐటియుసి యూనియన్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందనీ,దొంగే దొంగ దొంగ అన్నా చందంగా ఐఎన్టీయూసి నాయకుల తీరు ఉందని ఆరోపించారు. 2003 సంవత్సరంలో ఐఎన్టియుసి యూనియన్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో కక్ష సాధింపు చర్యలకు పూనుకున్న చరిత్ర కార్మికులు మరిచి పోలేదన్నారు. ఐఎన్టియుసి యూనియన్‌కి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలలో సింగరేణి కార్మికులకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు.ఎర్రజెండా సంఘం కార్మికుల పక్షాన పోరాడుతుందని, ఐఎన్టియుసి యూనియన్ యాజమాన్యం తొత్తులుగా వ్యవహరిస్తు తమ యూనియన్ పై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని మీ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం పనిచేయాలని ఆయన హితవు పలికారు. తమ యూనియన్ ఏ ఒక్క కార్మికునికి




అన్యాయం జరిగిన వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని, ఐఎన్టియుసి చౌక బారు మాటలు నమ్మ వద్దని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఆర్నకొండ ఆంజనేయులు, సివి రమణ, టేకుమట్ల తిరుపతి, గోపతి సత్యనారాయణ, పిట్ కార్యదర్శి మర్రి కుమార్, రాజేష్ యాదవ్, ఆంటోనీ, దినేష్, పోగుల రమేష్. మిట్ట పోషం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపెంపు పై చట్టం చేయాలి

### -తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి

**భైంసా టౌన్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**



బీసీ రిజర్వేషన్ల పెంపుకై వెంటనే అసెంబ్లి సమావేశం ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ లను జనాభా దామాషా ప్రకారంగా బీసీ లోని ఎ.బి.సి.డి. గ్రూప్ లోని అన్ని వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలని తమిళనాడు రాష్ట్రంలాగ 69 శాతం రిజర్వేషన్లను అమలు జరిపి దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని తెలంగాణా బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి భైంసా పట్టణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.అలాగే అసెంబ్లి ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీలాకిచ్చిన 42శాతం రిజర్వేషన్ల హామినీ కాకుండ బీసీ ల జనాభా దామాషా ప్రకారం 50 శాతంకు పై ఉన్న బీసీ లకు సామజిక న్యాయ కోణంలో ఆలోచించి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.అగ్రకులాలవారికి జనాభాకు మించి 10శాతం రిజర్వేషన్లకు రాని అభ్యంతరం బీసీ కులాల వారికి 50శాతం పెంచితే అభ్యంతరం ఏముందని పోశెట్టి అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీలపై నిజాయతీ చిత్త శుద్ధి ఉంటె తక్షణమే అసెంబ్లి సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు న్యాయపరంగా రావాల్సిన 50శాతం రిజర్వేషన్లను అమలు జరపాలని సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.

## అభారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పోలో లో పాల్గొన్న బెల్లంపల్లి సనాతన కంపెనీ..

### - వాహన్ డేటా అనాలసిస్ పోర్టల్ ప్రదర్శన

**బెల్లంపల్లి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని సనాతన ఐటి కంపెనీ తాము రూపొందించిన వాహన్ డేటా అనాలసిస్ పోర్టల్ ను ప్రవేశపెట్టింది. శుక్రవారం న్యూ ఢిల్లీ లోని భారత్ మండపంలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పోలో కంపెనీ సీఈఓ ఎర్ర రంగనాథ రాజు, డైరెక్టర్లు శ్రీనాథ రాజు, సాయినాథ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము రూపొందించిన వాహన్ డేటా అనాలసిస్ పోర్టల్ ను ప్రవేశపెట్టి రూరల్ ప్రాంతానికి చెందిన తమ కంపెనీ టెక్నాలజీ రంగంలో ముందడుగువేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ కంపెనీలు 1000 పాల్గొన్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పోలో తమ కంపెనీ పాల్గొని తాము రూపొందించిన వాహన్ డేటా అనాలసిస్ ను ప్రదర్శించడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## మరింత బాధ్యతతో పని చేస్తా

### - జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్‌గా శ్రీనివాస్

### - పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు తగిన గుర్తింపు

**లక్షెటిపేట రూరల్,జనవరి.1 సూర్య మేజర్ న్యూస్ .**

మరింత బాధ్యతతో కస్టపడి పని చేస్తానని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ అంకతి శ్రీనివాస్ అన్నారు. తనను నమ్ముకొని కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఇచ్చిన మాటను నేడు రుజువు చేశారు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన మండల మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమించారు. ఎమ్మెల్యే నివాసంలో అంకతి శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి నియమక పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నమ్మి తనకు ఈ పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే కు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అన్న కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్న అలాగే వారు చేసే సేవ కార్యక్రమాలన్న చాలా అభిమానమని అన్నారు. నమ్ముకున్న కార్యకర్తల కోసం దేనికైనా వెనుకాడడని, అలాగే కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు ఏదో విధంగా తగిన గుర్తింపుతో పాటు తన వంతు సహాయ సహకారాలు అందజేసే గుణం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుదని వారి సేవలను కొనియాడారు.



## టీం పంచముఖి యూత్ సభ్యుల చేయూత

### - ఆర్థిక సహాయం అందించిన తహసీల్దార్ సతీష్, పూజారి కృష్ణకాంతాచార్యులు

**మందమర్రి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది... ఏ పుటకు ఆ పూట గడవడమే కష్టమవుతున్న తరుణంలో మందమర్రి పట్టణంలోని మూడో జోన్ కు చెందిన జంగంపల్లి పద్మ కీళ్లవాతం వైద్యానికి డబ్బులు లేక మంచానికే పరిమితమైంది. వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో వీరి దయనీయ స్థితిపై మానవీయతో స్పందించిన మందమర్రి పంచముఖి ఆలయం పూజారి డింగరి కృష్ణకాంతాచార్యులు ఆధ్వర్యంలో టీం పంచముఖి యూత్ సభ్యులు చేయూతనందించేందుకు ముందుకు వచ్చి దాతల సహకారంతో 1,01,200 రూపాయల విరాళాలను సేకరించారు. శుక్రవారం పంచముఖి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్ చేతుల మీదుగా నగదును బాధితురాలు పద్మ-ఓదేలు దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ టీం పంచముఖి యూత్ సభ్యులు మంచి భావంతో అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకుని బృహత్తర కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎంతో కొంత నిధులు సమకూర్చి వారికి చేదోడు వాదోడుగా నిలవాలని యువతను జాగృత పరిచారు. అనంతరం టీం పంచముఖి యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం అంజయ్య, రాజు, అనిల్ యాదవ్, శశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లేక దూడపై చిరుత పులి దాడి

**సారంగాపూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ దుప్య తండా గ్రామం లో జాదవ్ ప్రేమ్ కుమార్ కు చెందిన లేగ దూడ పై చిరుత పులి దాడి చేసిందని స్థల పరిశీలన చేసి పంచనామా నిర్వహించిన అటవీ ఉప క్షేత్రాధికారి నజీర్ ఖాన్ తెలిపారు. నజీర్ ఖాన్ మాట్లాడుతు ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని వెంటనే అటవీ శాఖ సిబ్బందికి సకాలంలో సమాచారం ఇవ్వాలని తద్వారా నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని అన్నారు. వీరితో పాటు సుజాత వెన్నెల ఏబీవోలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించిన రామకృష్ణాపూర్ పోలీసులు.

**రామకృష్ణాపూర్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

వాహనదారులు తమ వాహనాలతో రోడ్డు మీద ప్రయాణం చేసే సమయంలో రోడ్డు భద్రతపై సరైన అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ అన్నారు, శుక్రవారం సాయంత్రం క్యాతనపల్లి హైవే క్రాస్ రోడ్ లో వాహనదారులకు



రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తగు సూచనలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పాదాచారులు రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్ గుర్తులు ఉన్నచోట రోడ్డు దాటాలనీ, కొందరు యువకులు రోడ్ల మీద బైక్ రేసింగ్, ఫోటో షూటింగ్, బర్త్ డే కార్యక్రమం లాంటివి చేస్తూ ప్రమాదలకు గురి అయ్యి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు .ఇకమీదట ఎవరైనా అలాంటి పనులు చేస్తూ రోడ్లమీద కనపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ హెచ్చరించారు. ఈ అవగహన కార్యక్రమం లో ఏ ఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్లు సునీల్, వెంకటేశ్వర్లు, సంజీవ్, సమ్మయ్య, వాహనదారులు పాల్గొన్నారు.

## షార్ట్సర్క్యూట్తో అగ్ని ప్రమాదం

**సారంగాపూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. గాడి లక్ష్మి గొడ్డు చిన్న అమ్మాయి తమ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. ఇంట్లో నుంచి దట్టమైన పొగలు వస్తుండడంతో స్థానికులు గమనించి వెంటనే తలుపులు పగలగొట్టి నీళ్లతో మంటలను ఆర్పివేశారు. ఈప్రమాదంలో ఇంటిలోని కూలర్ టీవీ ఫ్యాన్ దుస్తులు నిత్యావసరాలు కాలి బూడిదయ్యాయి మా కుటుంబంన్ని దయతో ఆదుకోవాలని కోరారు.

